

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం, 27 జూన్ 2025

8 పేజీలు


### ప్రణాళికాబద్ధంగా

# పని చేస్తున్న సిఎం

- తన కారు కింద పడి ఒక వ్యక్తి మరణిస్తే,పట్టించుకోని నాయకుడు
- కూటమి ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమం అందించామని చెప్పగలరా ?



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సాంప్రదాయ రాజకీయాలకు, గౌరవప్రదమైన రాజకీయాలకు విఘాతం కలిగే విధంగా భాషను భావజాలాలను వ్యాప్తి చేసేలా కొన్ని రాజకీయ పార్టీలు కొందరు రాజకీయ నాయకులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో దేశానికి ఒక దశ దిశ నిర్దేశం చేసిన జాతీయ నాయకులను మనం గౌరవించుకుంటూ వెళ్లాల్సినఅవసరం ఈ పరిస్థితుల్లో ఎక్కువగా కనిపిస్తున్నదని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి స్పష్టం చేశారు. గురువారం స్థానిక జిల్లాపరిషత్‌లో పలుఅభివృద్ధి కార్యక్రమాలు, కార్యాలయ ఆవరణలో మహనీయుల విగ్రహాలను సన్మానించుకునేందుకు వీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన రైలింగ్‌లను ప్రారంభించిన అనంతరం పాత్రికేయులతో మంత్రి పార్ధసారధి మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయనమాట్లాడుతూజాతీయ నాయకుల ం అంతా కూడా ఎంతో కష్టపడి దేశానికి స్వాతంత్రం తీసుకురావడమే కాకుండా,దేశ రాజకీయాల్లో గౌరవప్రదమైన సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ దేశం భవిష్యత్తులో ముందుకు వెళ్లే విధంగా ప్రణాళికలు రచించడం తోను ,దేశంలో అట్టడుగున ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు సామాజిక న్యాయం లభించడంలోనూవారి తరపున పోరాడిన మహనీయులని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా సంక్షేమ పాలనకు బలమైన స్థానం కల్పించేలా పరిపాలన అందించిన మహనీయులు

- తరువాయి 2లో..

# డ్రగ్స్ వద్దు - ఆరోగ్యం ముద్దు

- గంజాయి,మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ
- వినియోగం, విక్రయాలపై 1972,14446 టోల్ ఫ్రీ నెంబర్లు






**ఏలూరు,మేజర్‌న్యూస్:** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్, ఎక్సైజ్ రెవెన్యూ, తదితర శాఖల సంయుక్త ఆద్వర్యంలోగంజాయి, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణపై పలుపాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా ఫైర్ స్టేషన్ సెంటర్లో మానవహారాన్ని నిర్వహించారు. అనంతరం సుమారు 2 వేల మందితో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి ఫైర్ స్టేషన్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత జిల్లాగా ఏలూరును నిలుపుతామని, అందరిచేత ప్రతిజ్ఞ నిర్వహించారు.అదే విధంగా రంగునీటిలో అరచేతిని పెట్టి ఫ్లెక్సీ బ్యానర్ పై అందరూ ముద్ర వేశారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో నషాముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 26వ తేదీ వరకు నెలరోజుల పాటు గంజాయి, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణపై వివిధ అవగాహన

- తరువాయి 2లో..

## ఇద్దరు నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగుల సస్పెన్షన్

- పోస్టుమార్టం అసిస్టెంట్,జనరల్ డ్యూటీ అటెండర్‌పై వేటు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఏప్రిల్ 16వ తేదీన మొగల్తూరు ప్రాంతంలో ఉపాధి కూలీల మీదకు వ్యాన్ దూసుకు వెళ్ళిన ప్రమాదంలో జి.గంగాభవాని(50), కె.పావని (47) ప్రమాద ప్రాంతంలో మృతి చెందడం జరిగింది. మృతదేహాలను నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది.పోస్టుమార్టం సమయంలో పోస్టుమార్టం చేయడానికి రూ. 3వేలుసొమ్ము తీసుకున్నారని మృతుల బంధువులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో

- తరువాయి 2లో..

## డ్రగ్స్ రహిత జిల్లాగా పశ్చిమగోదావరి

- మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన





**భీమవరం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి అల్లూరి సీతారామరాజు స్మృతివనం వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అవగాహనర్యాలీ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగామార్చడానికిప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు.డ్రగ్స్‌కి బానిసలూ

- తరువాయి 2లో..

## వీర మరణం పొందిన ఎస్.ఐ అశోక్‌కు నివాళులర్పించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** విధినిర్వహణలో ఉండగానే ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఆలమూరు పోలీస్ స్టేషన్‌కి చెందిన ఎస్.ఐ ముద్దాల అశోక్ భౌతికకాయాన్ని గురువారం పట్టణంలోని స్వగృహానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్ బొమ్మిడి నాయకర్ ఆయన నివాసానికి చేరుకొని పూలమాల వేసి నివాళు లర్పించారు .అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ 'విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ముద్దాలఅశోక్ పోలీసు విభాగానికే గౌరవాన్ని

- తరువాయి 2లో..

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన వ్యోమగామి దంగేటి జాహ్నవి..



**అమరావతి/పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** అమెరికాకు చెందిన ప్రైవేటు సంస్థ టైటాన్ స్పేస్‌మిషన్‌కు ఆస్ట్రోనాట్ క్యాండిడేట్‌గా ఎంపికైన పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లుకు చెందిన దంగేటి జాహ్నవిని ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. అంతరిక్షంలోకిఅడుగుపెట్టబోతున్న భారతీయ తొలి తెలుగు మహిళగా జాహ్నవి ఘనత సాధించారు. స్పేస్ మిషన్‌కు వ్యోమగామి అభ్యర్థిగా ఎంపికైన జాహ్నవినిమంత్రి లోకేష్‌అభినందించారు. తెలుగుబిడ్డగా రాష్ట్రానికిగర్వకారణంగా నిలిచారనిఆయన ప్రశంసించారు. భవిష్యత్‌లో ప్రభుత్వపరంగా అన్నివిధాల ప్రోత్సాహం అందిస్తామని హామీఇచ్చారు. విద్యాశాఖ చేపట్టే స్టెమ్ అవుట్‌రీచ్ యాక్టివిటీలో ప్రభుత్వం తరపున భాగస్వామి కావాలని కోరారు.

# 400 మందికి పైగా యువ ఉద్యోగార్థులు ప.గో.జిల్లాలో 1యం1బి జాబ్ మేళాకు హాజరు





**భీమవరం,మేజర్‌న్యూస్:** విశ్వ తేజ డిగ్రీ కాలేజీతో భాగస్వామ్యంలో నిర్వహించిన 1యం1బి జాబ్ మేళా, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల యువతకు దాదాపు 300 ఉద్యోగ అవకాశాలను అందించింది.
– త్వరలో పశ్చిమ గోదావరిలో ఒక "జాబ్ రెడినెస్ సెంటర్" పశ్చిమ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ ఎ జూన్ 26, 2025 – నైపుణ్య లోటును తీర్చడం మరియు యువతకు ఉద్యోగయోగ్యతను పెంపొందించడంలో మైలురాయిగా నిలిచిన ఈ కార్యక్రమంలో, ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 1యం1బి (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) సంస్థ, విశ్వ తేజ డిగ్రీ కాలేజీ, పెనుగొండ, నరసాపురం తో కలిసి, పశ్చిమ గోదావరి జిల్లాలో తొలి 1యం1బి జాబ్ మేళాను గురువారం, జూన్ 26న నిర్వహించింది. ఈ జాబ్ మేళా యువ ఉద్యోగార్థులకు అనేక రంగాలలో ఉద్యోగ అవకాశాలనుకల్పించి,వారి జీవితాలను మార్చేదిశగా ముందడుగు వేసింది.ఒక రోజు పాటు కొనసాగినఈ జాబ్ మేళాలో కాలేజీ ప్రముఖులు మరియు 1యం1బి బృంద సభ్యులు పాల్గొన్నారు. పెనుగొండ, ఉండి, నరసాపురం, భీమవరం వంటి ప్రాంతాల నుండివచ్చినయువత ఉత్సాహం గా పాల్గొన్నారు.ఈ జాబ్ మేళా యొక్క ముఖ్య ఉద్దేశ్యం, ముఖ్యంగా తూర్పు  పశ్చిమ గోదావరి జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలను అందించడమే. తయారీ, రిటైల్, ఎలక్ట్రానిక్స్, టెలికాం, బిఎఫ్ఎస్ఐ  సేల్స్ వంటి అనేక రంగాలలో 300కి పైగా ఉద్యోగఅవకాశాలు అందుబాటు లోకి వచ్చాయి. అదనంగా, హాజరైన అభ్యర్థులు కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి వంటి ఇంటరాక్టివ్ సెషన్లలో పాల్గొని, కార్పొరేట్ సంస్కృతి, ఇంటర్వ్యూ సిద్ధతపై విలువైన సమాచారాన్ని పొందారు. ఈ కార్యక్రమం సందర్భంగా అనేక అభ్యర్థులు ఎంపికయ్యారు  తదుపరి నియామక దశలకు పంపించబడతారు.ఎంపికైన అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ మరియు తమిళనాడు రాష్ట్రాలలో నియమించనున్నారు. 1యం1బి వ్యవస్థాపకుడు మనవ్ సుబోధ్, ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ : "1యం1బి జాబ్ మేళా అనేది యువ ఉద్యోగార్థులకు మరియు ప్రముఖ నియామక సంస్థలకు మధ్య ఒక ముఖ్యమైన వేదికగా మారింది. అంతేకాకుండా, మేము వారిని అవసరమైన సాఫ్ట్ స్కిల్స్ మరియు ప్రొఫెషనల్ శిక్షణతో సమృద్ధిగా తయారు చేస్తున్నాం. యువత మరియు కంపెనీల అద్భుతమైన పాల్గొనడం చాలా ప్రేరణ కలిగించే విషయం. జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ మద్దతుతో ఇది ఒక ప్రారంభం మాత్రమే –పశ్చిమ గోదావరి యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడమే మా  లక్ష్యం.అనిఅన్నారు."ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించడమే కాకుండా, 1యం1బి త్వరలో పశ్చిమ గోదావరిలో ఒక "జాబ్ రెడినెస్ సెంటర్"ను కూడా ఏర్పాటు చేయనుంది. గత నెల తూర్పు గోదావరి జిల్లా మల్కిపురంలో నిర్వహించిన 1యం1బి జాబ్ మేళాలో 350 మంది యువ ఉద్యోగార్థులు పాల్గొని, 200 ఉద్యోగ అవకాశాలు అందించబడ్డాయి.ఈ జాబ్ మేళాల కార్యక్రమం, యువతకు స్థిరమైన, మంచి పారితోషికం కలిగిన ఉద్యోగాలు కల్పించి, ఆర్థిక అభివృద్ధి, దీర్ఘకాలిక కెరీర్ అభివృద్ధి లక్ష్యంగా నడుస్తోంది.

## డ్రగ్స్ రహిత జిల్లాగా పశ్చిమగోదావరి

మొదటిపేజి తరువాయి

కాకుంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చున్నారు. మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు, స్నేహితులపై నిఘాఉంచివారి కదలికల ను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఆల్కహాల్  వినియోగం ఫ్యాషన్‌గా మారిపోయిందని ఇది ఎంత మాత్రం మంచిది కాదన్నారు.జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ  ముఖ్యంగా యువత విద్యపై దృష్టి కేంద్రీకరించాలని ఆల్కహాల్, డ్రగ్స్ వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా పశ్చిమ గోదావరి జిల్లాను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ చదువుకునే దశలో  విద్యార్థిని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని చెడు స్నేహాల వైపు వెళ్ళకూడదద అన్నారు.ఇటీవల యువత ఆల్కహాల్,గంజాయికి అలవాటు పడుతున్నారని తల్లిదండ్రులు వారి పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి,జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ కే.భీమారావు, ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ ఆర్ఎస్ కుమారేశ్వరన్, డీఎస్పీ జయ సూర్య, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు,డిఎన్ఆర్, ఎస్ ఆర్ కె ఆర్,బివి రాజు,ఆదిత్య కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు,  మెంటే పార్థసారథి, ఇందుకూరి రామలింగరాజు, మేరగని నారాయణమ్మ చెరుకువాడ రంగ సాయి, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వీర మరణం పొందిన ఎస్.ఐ అశోక్‌కు నివాళులర్పించిన విప్ నాయకర్

మొదటిపేజి తరువాయి

తీసుకొచ్చారు. ఆయన వంటి అధికారుల సేవలను మనం ఎప్పటికీ మర్చిపోలేము. వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా తోడుంటాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ అధికారులు, పార్టీ నాయకులు, బంధువులుప్రజలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.


## లారీ కింద పడి వృద్ధురాలు మృతి

**భీమడోలు,మేజర్‌న్యూస్** : తమ కుమార్తె ఆసుపత్రిలో ఉండడంతో ఇంటి నుండి క్యారేజీ పట్టుకెళ్తున్న భార్యాభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో మహిళ మృతి చెందింది. లారీ పక్కగా వెళుతూ అదుపుతప్పి లారీ చక్రాల కింద పడడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వృద్ధురాలు ఘటన స్థలంలోనే మృతి చెందింది. ఈ ఘటన భీమడోలు మండలం పూళ్ళ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కొవ్వాడ లంక గ్రామానికి చెందిన ఘంటసాల సీత మహాలక్ష్మి (60)గా మృతురాలిని గుర్తించారు.



# పొగాకు రైతులకు న్యాయం చేయండి

### – టుబాకో బోర్డు పాలకవర్గానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి



**ఏలూరు,మేజర్‌న్యూస్** : గతంతో పోల్చితే రాష్ట్రంలో ప్రత్యేకించి దక్షిణాది ప్రాంతంలో ఈ సీజన్లో సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని, మరోవైపు రాష్ట్రంలో పొగాకు మార్కెట్‌కు దిక్సూచిగా ఉండే కర్ణాటకలో ధరలు బాగున్నా మార్కెట్ మందకొడిగా సాగుతోందని,దాదాపు 40 శాతం వరకు పొగాకు రైతుల వద్దనే ఉన్నందున త్వరగా వేలం నిర్వహించాలనే రైతుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోవాలని ఏలూరు ఎంపీ,టొబాకో బోర్డు సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు. గుంటూరు ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన టొబాకో బోర్డు పాలకవర్గం సమావేశంలో ఎంపీ వర్చువల్ పద్ధతిలో పాల్గొన్నారు. జూలై తొలి వారంలో వేలం కేంద్రాలు ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని ఎంపీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు. పొగాకు రైతులు సాగు చేసిన పంట చివరి ఆకు వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులకు సూచించారు. బోర్డు నిబంధనలు సడలించి వర్జీనియా పొగాకు పంట సాగు రిజిస్ట్రేషన్, బ్యారన్ లైసెన్సుల గడువును ఏడాది నుంచి మూడేళ్లకు పొడిగిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని ఎంపీ ప్రస్తావించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పొగాకు రైతులకు ఊరటకలిగిందని, 2025–26 పంట సీజన్ నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిందని ఎంపీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఒడిశాల్లోని 83,500 మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఎంపీ పేర్కొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్న సిఎం

మొదటిపేజి తరువాయి

నందమూరి తారకరామారావు అన్నారు. ఒకవైపు విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాను సమగ్ర అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తుంటే , మరోవైపు విద్వేషాలు, భావోద్వేగాలు, అల్లరి మూకలను రెచ్చగొడుతూ విధ్వంశాలు సృష్టిస్తూ రాజకీయాలు చిన్నభిన్నం చేయాలని కొంతమంది నాయకులు చూస్తున్నారన్నారు. పరామర్శ పేరుతో తన కారు కింద పడి ఒక వ్యక్తి మరణిస్తే, కనీసం ఆవిషయం పట్టించుకోలేని స్థితిలో నాయకులు ఉండడంఅంటే ప్రజలంతా ఇవి ఆలోచించాలన్నారు. ప్రజలే న్యాయ నిర్ణీతలు..  కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ కార్యక్రమాలను అమలు చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లుతుందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమం అందించామని ఎవరైనా చెప్తే కూటమి నాయకులు చర్చకు సిద్ధమని,అంతేగాని నరికేస్తాం తొక్కేస్తాం అనేటువంటి ప్రేలాపనలు సరికాదన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, అటువంటి వారి చేతుల్లోకి మళ్ళీ రాష్ట్రం వెళితే ఎలా ఉంటుంది అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. గత ప్రభుత్వం అందించిన సంక్షేమం కన్నా రాష్ట్రానికి చేసిన నష్టం నాలుగైదు రెట్లు ఎక్కువ ఉందన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును, అమరావతిని నిర్వీర్యం చేసిందన్నారు.విధ్వంసకర శక్తులు చేసే ప్రసంగాలు గాని,పనులు గాని రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడవనిమంత్రిపార్థసారథిస్పష్టం చేశారు.సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటిరాధాకృష్ణయ్య (చంటి),ఆప్కాబ్ చైర్మన్ గన్నీ విరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు - ఆరోగ్యం ముద్దు

మొదటిపేజి తరువాయి

కార్యక్రమాలు నిర్వహించుకున్నామన్నారు. ఇటీవల ఒరిస్సా నుంచి వరంగల్‌కు తరలిస్తున్న 395 కేజీల గంజాయిని జంగారెడ్డిగూడెం వద్ద ఈగిల్ టీమ్ సహకారంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో 12 గంజాయి హాట్స్ పాట్లను గుర్తించి ఆ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు, విజుబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేయడమైనదన్నారు. గంజాయి, డ్రగ్స్ తదితరరాలు విక్రయాలు,రవాణా,సేవించుట సమాచారం తెలిస్తే 1972,14446 టోల్ ఫ్రీనెంబర్లకు తెలియజేయాల న్నారు. జిల్లా ఎస్పీ కెప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో డ్రగ్స్ కు బానిసలు కాకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుల కొరకు ప్రభుత్వం ఆదేశాలపై జిల్లా పోలీసు,కలెక్టర్ అనేక రకములైనటువంటి చర్యలను తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా మీ చుట్టు ప్రక్కల డ్రగ్స్ అమ్మకాలు జరిపితే 1972 కి లేదా డయల్ 112 కు వాట్స్ అప్ నెంబర్ 9550351100కి సమాచారం సమాచారం అందించవచ్చున్నారు.జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకుకృషిచేయాలన్నారు.ఎమ్మెల్యే  బడేటి  రాధా కృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థిని విద్యార్థులను ఒకే చోట చూడడం చాలా ఆనందంగా ఉందని,మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను గురించి, మత్తుపదార్థాలకు అలవాటు పడితే ఆ కుటుంబాలు,ఆ విద్యార్థులు బంగారు భవిష్యత్తును పాడవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అండ్ సూర్యచంద్రరావు ,ఆర్డిఓ అచ్యుత అంబరీష్,డిఎస్పి డి శ్రావణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్ కుమార్,తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇద్దరు నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగుల సస్పెన్షన్

మొదటిపేజి తరువాయి

దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు.విచారణలో అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో పోస్టుమార్టం అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరావు (ఔట్సోర్సింగ్) ఉద్యోగిని ఉద్యోగం నుండి తొలగిస్తూ జనరల్ డ్యూటీ అటెండర్‌గా పనిచేస్తున్న కె.ఉదయ బాబును సస్పెండ్‌చేస్తూ జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్తర్వులు జారీ చేశారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి




న్యాయమూర్తి గంగరాజు

**నరసాపురం, మేజర్ న్యూస్:**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణా దినోత్సవం స్థానిక శ్రీ వైఎన్ కళాశాలలో ఎన్. ఎస్.ఎస్.,ఐ.క్యూ. ఏ.సి, నరసాపురం మండల న్యాయ సేవాదికార సంస్థ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి జి.గంగరాజు మాట్లాడుతూ, 'మాదక ద్రవ్యాల వాడకం అనేది మన భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజంలో అపఖ్యాతి పాలవడం, తల్లిదండ్రుల పేరు చెడగొట్టడం వంటివి జరుగుతాయని, కాబట్టి యువత ప్రధానంగా చదువు మీద దృష్టి సారించాలని అన్నారు. మంచి భవిష్యత్తు నిర్మాణానికి కావలసిన స్కిల్స్ నేర్చుకుని జీవితంలో స్థిరపడితే దానివలన వచ్చిన గౌరవం వలన మనకే కాక మీ తల్లిదండ్రులకు కూడా సమాజంలో కీర్తిని తెచ్చిన వారని, కాబట్టి యువత ప్రధానంగా చెడు సాహసాలు మానుకోవడం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రేరేపించే వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించాలని, స్త్రీలను,అమ్మాయిలను గౌరవించాలని, అప్పుడే మన సమాజం బాగా ఉంటుందని ' అన్నారు. నరసాపురం పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ బి.యాదగిరి మాట్లాడుతూ, 'మాదక ద్రవ్యాల వాడకం , అమ్మాయిలను, స్త్రీలను ఏడిపించడం చట్ట రీత్యా నేరమని, మత్తు పదార్థాల మత్తులో మీరేమి చేస్తారో తెలియదని, సైకో లా వ్యవహరిస్తారని, మాదక ద్రవ్యాల వాడుతూ దొరికితే చాలా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత అప్రమత్తంగా ఉండి, డ్రగ్స్ వాడుతున్న వారు గనక మీకు తెలిసినట్లయితే వారి గురించిన సమాచారాన్ని మాకు అందచేసినట్లయితే వారిని డి అడిక్షన్ కేంద్రానికి పంపి వారని మామూలు మనుష్యులుగా మారేట్టు చేస్తామని' అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, డా. కె ఎస్ వి రంగారావు, డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ ,లీగల్ సర్వీసెస్ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, ఫణికర్, ఎనుముల సతీష్ కుమార్, నక్కా ఆనంద్ బాబు, డి. అడిక్షన్ సెంటర్ డైరెక్టర్ డా. దీపక్ , జేసుప్రసాద్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ చింతసోమేశ్వరి,సాధె యాకోబు, కోర్టు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, ఎన్.ఎస్.ఎస్. కేడేట్స్, పాల్గొన్నారు.

# పెదగరువు గ్రామస్తులు తహసిల్దార్‌కు వినతి పత్రం



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** ఏళ్ళవాని గురువు పంచాయతీ పరిధిలో గల పెదగరువు గ్రామానికి చెందిన స్మశాన వాటిక కు వెళ్లే దారి లేక నానా ఇబ్బంది పడుతున్నామని, గ్రామస్తులు తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్ కి గురువారం వినతిపత్రం అందజేశారు, 8 సెంట్లున్న పెదగరువు స్మశానానికి స్థలం సరిపోక దాతల సహకారం కోరగా, దొడ్డ ఏడుకొండలు 8 సెంట్లు భూమి, యాదవ రెడ్డి సాంబమూర్తి నాలుగు సెంట్లు భూమి ఇవ్వడంతో 20 సెంట్లు స్థలం ఏర్పడింది, అయితే స్మశానానికి వెళ్లే దారి కొబ్బరి చెట్లు అడ్డు రావడంతో చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు, వైసీపీ పార్టీకి చెందిన ఒక నాయకుడు కు పొలం ఉంది, ఆ దారిలో వెళ్లేందుకు నిరాకరించడంతో గ్రామ పెద్దలు తహసిల్దార్ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, స్మశాన అభివృద్ధికి జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు రూ 18 లక్షల గ్రాంటును తీసుకువచ్చారు, ఈ గ్రామంలో 300 దళిత కుటుంబాలు నివాసం ఉంటున్నారు, తాసిల్దార్ సమస్యపై స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని చెప్పారు, వినతి పత్రం అందజేసిన వారిలో భూపతి సుబ్బారావు, దేవా వసంతరావు, వడ్డపాటి చిన్ని, బొంతు ప్రసాద్, దుక్కిపాటి శ్రీనివాసరావు, భూపతి నాగేశ్వరరావు, భూపతి చిన్న పెద్దిరాజులు ఉన్నారు,

# మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ






## - యువత మత్తు పదార్థాలకు బలి కావద్దు

**కైకలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలపై గురువారం ప్రపంచ మత్తు పదార్థాల నివారణ దినోత్సవం పురస్కరించుకుని నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,ఆదేశాలపై డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో కైకలూరుట్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ,ఎస్ఐ వెంకట్ కుమార్,శ్రీనివాస్ వారి సిబ్బందితో మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ కైకలూరు పట్టణ వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు పుర ప్రముఖులు ప్రజలు తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యానికి నష్టం కలిగించే విధంగా కుటుంబాలు పతనమయ్యే ప్రమాదం ఉంది. నేరాలు,యువత భవిష్యత్తు నాశనం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ "డ్రగ్స్ వినియోగం అనేది తాత్కాలిక మత్తే కానీ దీని ఫలితం జీవితాంతం బాధే.యువత తమ విలువైన జీవితాలను ఈ మత్తు పదార్థాలకు బలి చేయకూడదు. మత్తు పదార్థాలపై శాశ్వతంగా పోరాటం చేయాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరం అని పేర్కొన్నారు. ప్రతి దేశానికి యువత వెన్నెముకులాంటి వారిని అటువంటివారిని నిర్వీర్యం చేయటానికి దుష్ట శక్తులు ఇటువంటి మత్తు పదార్థాలకు యువతను గురి చేస్తారని, పోలీసు శాఖ డ్రగ్స్ సరఫరా, వినియోగాలపై గట్టి పర్యవేక్షణ జరుపుతూ,జిల్లా అంతటా మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు చేపడుతోందన్నారు.

# ఉమెన్స్ కళాశాల దగ్గర సిబ్బంది దీక్ష




**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక బిజిబిఎస్ మహిళా కళాశాల దగ్గర ఆ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. విధి నిర్వహణలో పాల్గొనేందుకు కళాశాలకు వెళ్లిన సిబ్బందికి చేదు అనుభవం ఎదురయ్యింది. మిమ్మల్ని ఉద్యోగం నుండి తొలగించారు. లోనికి రావడానికి వీలులేదని గేటుకు తాళం వేశారు. విధి లేని పరిస్థితిలో ఉదయం నుండి సాయంత్రం వరకు గేటు దగ్గర కూర్చుని దీక్ష చేశారు. బుధవారం ఇదే కళాశాలకు వివిధ ఫిర్యాదులపై విచారణకు వచ్చిన ఇంటర్ కాలేజియేట్ ఆర్ జె డి కి కూడా కూడా ఇదే అనుభవం ఎదురయింది. సుమారు అరగంటసేపు గేటుకు తాళం వేసి తీయకపోవటంతో ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# నేటి నుంచి జగన్నాథ రథోత్సవాలు ప్రారంభం





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన లక్ష్మీపురం శ్రీ సంతాన వేణు గోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో నేటి నుండి వచ్చే జూలై నెల 6వ తేదీ వరకు స్వామివారి రథయాత్ర ఉత్సవాలు జరుగుతున్నాని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్‌వివిఎస్ మూర్తి తెలిపారు.ఆలయ అధికారులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది మెరిమెట్లు కొలిపే విద్యుత్ దీపాలంకరణలు చేశారు.నేడు లక్ష్మీపురం నుండి ద్వారకాతిరుమల వరకూ సాయంత్రం ఏడు గంటలకు జగన్నాథుని రథయాత్ర నిర్వహిస్తారు. చివరి రోజు లక్ష్మీపురం నుండి తిమ్మాపురం వరకు ఊరేగింపుగా తీసుకొని వెళతారు.రథోత్సవంలో భాగంగా స్వామి వారు పది రోజులు పది అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించ వలనని ఆలయ వర్గాలు తెలిపాయి.

## గందరగోళ పరిస్థితులను చక్కదిద్దండి మహా ప్రభో

### - జేసి రాహుల్ కి సర్వేయర్లు,వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వినతి



**ఉండి,మేజర్ న్యూస్ :** సచివాలయ హేతు బద్దీకరణలో భాగంగా గ్రామ సర్వేయర్లు పదోన్నతి వర్గీకరణ సర్వే ర్లను వీఆర్వో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఏశాఖలోనికి కలుపుతారో తెలియని అయోమయం, గందరగోళ పరిస్థితులను చక్క దిద్దండి మహా ప్రభో అంటూ ఆయా శాఖల ఉద్యోగులు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి మొరపెట్టుకున్నారు. సర్వేయర్లు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,విజయవాడలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రాహుల్ కుమార్ రెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు చిన్నారావు మాట్లాడుతూ తమ ఆవేదన,ఏ శాఖలో కలుపుతారు తెలియని గందరగోళ పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సారించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మీ సమస్యలను, అయోమయం, గందరగోళ పరిస్థితులను ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామ సర్వేలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాదకద్రవ్యాల వ్యతిరేకదినోత్సవంలో బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి ముఖ్యంగా యువతను చైతన్య పరచడం కొరకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులు తలపెట్టిన మహత్తర కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం జీవి మాల్ వద్ద నుండి పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికుల చైర్మన్ వలవల బాబ్జి డి.ఎస్.పి విశ్వనాథ్‌లు పాల్గొన్నారు. యువతతో పాటు అధికారులు పెద్దసంఖ్యలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి పోలీస్ హైలాండ్ వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూన్ 26న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని,మాదక ద్రవ్యాల వినియోగం శారీరక, మానసిక, సామాజిక పరంగా వ్యక్తి,కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గంజాయి నిర్మూలన కొరకు ఈగల్ డిపార్ట్మెంట్ నెలకొల్పి గంజాయిను మూలాలతో సహా రుకు మారుపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈ గంజాయి కి ఒకసారి అలవాటు పడ్డట్లయితే అది జీవితాన్ని నాశనం చేసే స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనకు సహాయం చేసే సంఘవ్యతిరేక శక్తులను ఈగల్ డిపార్ట్మెంట్ రూపుమాపు తుందని వీరికి సహాయంగా అన్ని శాఖలు పనిచేస్తాయని తెలిపారు. విద్యార్థులు ఈ మార్గాలకు దూరంగా ఉండాలని, తమ కలలు, లక్ష్యాలను పరిరక్షించు కోవాలని సూచించారు. తల్లితండ్రులు ప్రతిక్షణం తమ పిల్లలను గమనించాలని, సంఘ విద్రోహక కారుల వలలో మొబైల్ ద్వారా పడ నీయకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశంవిద్యార్థుల్లో చట్టపరమైన అవగాహనను పెంపొందించడంతో పాటు,సమాజానికి హానికరమైన వ్యసనాలకు వ్యతిరేకంగా ధైర్యంగానిలబడే ధృడమైన మానసిక స్థైర్యాన్ని అందించడమేనని వివరించారు. గత ప్రభుత్వ వైసిపి పాలనలో స్వర్ణాంధ్ర గా వెలుగు పొందుతున్న ఆంధ్రప్రదేశ్ ను గంజాయి ఆంధ్రగా మార్చిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. భారతదేశంలో ఏ మూలన గంజాయి పట్టబడిన దాని మూలాలు ఆంధ్ర రాష్ట్రంలో ఉండే ఘనత దక్కించుకున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆది ప్రసాద్, రూరల్ సీఐ, రమేష్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఎమ్మార్వో సునీల్, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, అడపా ప్రసాదు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలు రైతులంతా కార్డులు పొందాలి

### తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్** :మండలంలోని నవరసాపురం,సరిపల్లి, లక్ష్మీనేశ్వరం,వైఎస్ పాలెం గ్రామాలలో కౌలు సాగు హక్కు పత్రం గ్రామసభలు గురువారంఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కౌలు కార్డు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి,కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు కార్డులు పొందాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఏ జోషిలా వ్యవసాయపరంగా కౌలు గుర్తింపు కార్డు ఉంటేనే పంట నమోదు ప్రభుత్వం నుండి వచ్చే వివిధ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పొందుటకుగాను అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం వారి సహకారంతో కౌలు రైతులు,రుణం పొందని రైతులు స్వయంగా రైతు సేవ కేంద్రం ద్వారా కామన్ సర్వీస్ సెంటర్స్ వారి ద్వారా ఎకరానికి రూ 42,000/- భీమ మొత్తానికి గాను రూ.210/- ప్రీమియం చెల్లించినట్లయితే ఈ ఖరీఫ్ సీజన్లో భీమా రాయితీ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,సర్పంచులు డిటి కిషోర్ ఏఈవో లక్ష్మీనారాయణ, వీఆర్వోలు వి ఏ ఏ, విహెచ్ఏలు రైతులు పాల్గొన్నారు.

# గంజాయి,డ్రగ్స్ నుండి బయటకు రండి..!

**- జీవితం ఒక వరం**

**- మత్తులో నాశనం చేసుకోవద్దు : సిఐ**



**కైకలూరు, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా కైకలూరు రూరల్ సీఐ రవికుమార్ స్పందిస్తూ మంచి జీవితం కావాలంటే వ్యక్తిగతంగా సామాజికంగా వృత్తి పరంగా అభివృద్ధి చెందాలి, దీనికోసం మంచి అలవాట్లు అలవర్చు కోవటం విద్య ఆరోగ్యం ఆనందం సంబంధాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి మనిషి బిజీ లైఫ్ కు అలవాటు పడిపోతున్నాడు దీనివల్ల టెన్షన్స్ పెరిగిపోయి వ్యసనాలకు అలవాటు పడి రోగాల బారిన పడుతున్నాడు అధిక ఆలోచనలు వల్ల మానసిక ప్రశాంతత లేకుండా పోతుంది. మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే కొన్ని పదార్థాలు నల్లమందు హెరాయిన్ గంజాయి,కో కైన్, మద్యపానం, ధూమపానం గుడుంబా, బీడీతంబాకుఇలా మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు తీసుకున్నప్పుడు నాడీ మండలానికి చేరి మెదడులోని నాడి కణాలను ఉత్తేజపరుస్తుంది. తద్వారా డోపమైన్ అనే రసాయన పదార్థం విడుదలై మత్తు ఉషారుగా ఉన్నట్టుగా అనుభూతి పొందుతారు. ఈ అనుభూతి పొందే ప్రయత్నంలోనే మత్తుకి బానిసలు అవుతారు. ఇందులో ప్రధానంగా యువకులే ఎక్కువగా ఉండటం విశేషం.దీనికి బానిసలైన మనుషులు సర్వం కోల్పోయి నిర్భాగ్యులవుతు న్నారు. మాదక ద్రవ్యాలు మనిషి మానసిక స్థితిపై ప్రభావం చూపుటమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి,వాటికి బానిసలై ఒక్కసారి దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారందరో ఉన్నారు.ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయించినా,వాటితో పట్టుబడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పొలం పిలుస్తోంది రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు



ద్వారక తిరుమల,మేజర్ న్యూస్ : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కుటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులతో అధికారులు నేరుగా పొలాల వద్ద పంటలకు కావలసిన సూచనలు సలహాలు చేయడానికి ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమం వారంలో ప్రతి మంగళ,బుధవార లల, మండలంలోని ఒక గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారని దానిలో భాగంగా బుధవారం తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ సిబ్బంది ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి యస్ చెన్నకేశవులు హాజరై రైతులకు ప్రభుత్వ పథకాల గురించి,వివిధ రకాల పంటలలో వచ్చే చీడపీడల నివారణ గురించి, క్షుణ్ణంగా రైతులకు అధ్యయనం చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యులుశ కోయ్యలమూడి వెంకట సరిత రామ్మోహనరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గరిమెళ్ళ రాంబాబు,ఆచంట సత్యనారాయణ,కుంచం చంటి,ఏపూరి కిషోర్,గ్రామ ఉద్యానవన సహాయకులు, సత్య ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభించిన ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 1వ వార్డు శ్రీహరిపేట, మొగల్తూరు,సీతారాంపురంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థల సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ (టైలరింగ్)ను గురువారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ శిక్షణ ద్వారా మహిళలకు స్వావలంబన సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందుబాటులోకి రానున్నాయని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడ్డ మహిళలకు ఈశిక్షణ ఉపయుక్తంగా మారుతుందని అన్నారు.ప్రభుత్వసంక్షేమపథకాల సద్వినియోగం తో మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని ఎమ్మెల్యే నాయకర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, బందెల రవీంద్ర ,పిల్లా శ్రీహరి, ఇంటి మురళి, వట్టిప్రోలు సతీష్, కుసుమ కిరణ్ , గన్నాబత్తుల దుర్గాప్రసాద్, అధికారులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్** :నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేయడం కూటమి ప్రభుత్వం ద్యేయమని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు.గురువారం మండలం లోని నెగ్గిపూడి గ్రామంలో అంబేద్కర్ రోడ్డు, లూధరన్ చర్చి సమీప కాలనీలో 100 కేవి విద్యుత్ ట్రాన్స్ఫారం ను ఆయన ప్రారంభించారు.ఆచంట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సమస్య అనేది ఉండకుండా ఒక్కొక్కటి పరిష్కారం చేస్తున్నట్టు అన్నారు.అనంతరంగ్రామంలో పంచాయతీ వద్ద ఆర్వో మంచినీటి ప్లాంట్‌ను అయన ప్రారంభించి, జలాలను వృధా చేయకుండా వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీల నాయకులు, పంచాయతీ సర్పంచ్ ఎం. లక్ష్మి, ఉప సర్పంచ్ అల్లం సాయి రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ద్వారకాతిరుమల సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :** మండలంలోని ద్వారకాతిరుమల సెక్షన్ పరిధిలో 33/11 దేవినేనివారిగూడెం జిజిగుంట 33కెవి ద్వారకాతిరుమల లైన్ లో ఉన్న చెట్టు కొమ్మలు నరికీ వేత ,మరమ్మతులు పనులు నిమిత్తం ఈ నెల 27వ తేది శుక్రవారం ఉదయం 7గంటల నుండి మద్యహ్నాం 1గంట వరుకు పనులు జరుగును.అందువల్లమెట్టగూడెం,రామన్నగూడెం,హెచ్ లింగపాలెం, టౌన్ ఫీడర్‌వాళ్ళుకి,దొరసానిపాడు, గుండుగోలు కుంట, తాడిచర్ల, వెంకట కృష్ణాపురం, మధ్యాహ్నాం వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెఎం అంబేద్కర్ ప్రకటనలో తెలిపారు.కనుక వీనియోగదరులు సహకరించాలని కోరారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి మేజర్ న్యూస్:** అనారోగ్య కారణాలతో బాధపడుతున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు 6 లక్షల రూపాయల చెక్కులను అందించి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. గురువారం ఎమ్మెల్యే స్వయంగా బాధితుల ఇంటి వద్దకే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను పరామర్శించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి మంజూరైన చెక్కులను అందించడంతోపాటు అన్ని విధాల వారికి అండగా ఉంటామని సంపూర్ణ ఆరోగ్యంతో వారంతా కోలు కోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పలు కారణాలతో అనారోగ్యానికి గురైన దెందులూరుమండలం గాలాయగూడెం లోనీ అంబటి సుబ్బారావుకు రూ.30వేలు చెక్కును, బెల్లపువాసుకు రూ.78,988ల చెక్కును,దెందులూరు మండలం రామారావు గూడెంకి చెందిన అరిగెల రామ తులసికి మంజూరైన రూ.37,292 చెక్కును, దెందులూరు మండలం ముప్పవరం పంచాయతీ గండివారిగూడెంకి చెందిన షేక్ రహీమ్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు అయిన రూ.4,25,2500 చెక్కును, దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో తానింకి.రమేష్ అనే బాధితుడికి రూ.41,625ల(సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి బాధిత కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పెను ప్రమాదం

**– రూ.5లక్షల 50వేలు ఆస్తి నష్టం**



**ఉండి,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గురువారం పెను ప్రమాదం సంభవించింది. గ్రామానికి చెందిన కుడిపూడి పద్మావతికి చెందిన రెండు పోర్షన్ల ఆర్సి డాబా లో ఒక పోర్షన్లు పద్మావతి మరొక పోర్షన్లు లంక అమ్మాజీ అద్దెకు ఉంటున్నారు. లంక అమ్మాజీ ఉంటున్న పోర్షన్ లోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఫ్రిజ్ నుండి పొగ సంభవించి రెండు పోర్షన్లు గృహపుకరణ సామగ్రి అంతా కాలి బూడిదయ్యింది. సుమారు ఐదు లక్షల 50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామ విఆర్ఓ చిన్నారావు అంచిన వేశారు . ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం గానీ పశు నష్టం గాని జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సంఘటన నివేదికను స్థానిక తాసిల్దార్ కావడి నాగార్జునకు నివేదించినట్లు చిన్నారావు పేర్కొన్నారు.

ప్రమాద సంఘటనను అదుపు చేసేందుకు భీమవరం ఫైర్ స్టేషన్కు ఫిర్యాదు చేయగా సూర్య బ్రహ్మ ఎస్ఎంఎల్ ఎఫ్ఐసి వారి సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేయటం జరిగిందని చిన్నారావు తెలిపారు.

# జీ తెలుగు అందిస్తున్న సూపర్ హిట్ సినిమా 'తండేల్'..

**– ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు!**




**రాజమండ్రి,మేజర్న్యూస్ :** వారంవారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ 'తండేల్' ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ 'తండేల్' ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే!చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన 'తండేల్' సినిమా ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్పై రూపొందింది. ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథ రాజు (నాగ చైతన్య) అనే చేపల వేటగాడు, అతని బాల్య స్నేహితురాలు సత్య (సాయి పల్లవి) జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఒక భయంకర తుఫాను కారణంగా రాజు వెళ్లిన బోటు విదేశీ జలాల్లోకి చేరడంతో అతను పాకిస్థాన్ అధికారుల చేతిలో బందీ అవుతాడు. పాకిస్థాన్ నుంచి రాజు ఎలా తిరిగి వచ్చాడు? రాజుని విడిపించడానికి సత్య ఏం చేసింది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే 'తండేల్' సినిమా చూడాల్సిందే! ఈ సినిమాలో నాగ చైతన్య తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటనను ప్రదర్శించగా, సాయి పల్లవి నటన ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ప్రధానపాత్రల్లో నటించగా, పృథ్వీరాజ్, కల్పలత, కరుణాకరన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ ఆదివారం ప్రసారమయ్యే 'తండేల్' సినిమాని కుటుంబసమేతంగా మీ జీ తెలుగు వేదికగా తప్పకుండా చూడండి!అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. తండేల్ మూవీ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సందర్భంగా రేడియో సిటీతో కలిసి 'జీ తెలుగు-రేడియో సిటీ తండేల్ కాంటెస్ట్'ని రన్ చేయబోతోంది. శ్రోతలు ఈ కాంటెస్ట్లో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి ఆర్జే అడిగే ప్రశ్నలకు 9586060601 వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపించాలి. ఈ కాంటెస్ట్లో గెలుపొందిన విజేతలను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి!

# సిపిఎం నిధికి విరాళాల సేకరణ

యలమంచిలి,మేజర్ న్యూస్: నిరంతరం ప్రజా సమస్యలపై పెరగని పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ నిధికై మండలంలోని చించినాడలో గురువారం ఆ పార్టీ యలమంచిలి మండల కార్యదర్శి కానేటి బాలరాజు నేతృత్వంలో ప్రజా విరాళాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి,డివై. వై.ఎఫ్.ఐ నాయకులు తెన్నేటి స్టాలిన్, విప్పర్తి రమేష్, భారతల పద్మరాజు, తెన్నేటి జయరాజు, పల్లేరు ఆనందరాజు, చుట్టుగుళ్ళ నరేష్, రాపాక ప్రభుదేవా, పొన్నపల్లి అంజిబాబు, పల్లేరు సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## జూలై రేషన్ సరుకులను పంపిణి ప్రారంభించాలి

**– తహసీల్దార్ ఎన్.భారతి విజయలక్ష్మి**



**పాలకోడెరు,మేజర్న్యూస్:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన రేషన్ డీలర్స్ సమావేశం లో ఆమె మాట్లాడారు. 65ం వృద్దులకు, వికలాంగులకు నేటి నుంచి 30 వ తేది వరకు వారి ఇళ్ల వద్దనే సరుకు అందజేయాల్సన్న ప్రభుత్వ ఆదేశాలను సక్రమంగా నెరవేర్చాలని అన్నారు.జూలై 1 వ తేది నుంచి 15వ తేది వరకు షాపులు వద్దనే సమయ పాలన పాటించి సరుకులు పంపిణి చేయాలని అన్నారు. అలాగే ఇ కె వై సి పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశం లో సీఎస్డిటీ ఆది శేషయ్య, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంగ కృష్ణ, ప్రధాన కార్యదర్శి సోము సాయి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు చినబాబు, బైరెడ్డి వెంకటేశ్వరరావు, సుజాత, ఉష, అరుణ,రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గుణ్ణంపల్లి హైస్కూల్ ప్లస్‌లో నో డ్రగ్స్ డే



**ద్వారకతిరుమల ,మేజర్న్యూస్:** గుణ్ణంపల్లి హైస్కూల్‌లో శుక్రవారం ఉదయం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాలుగురించివివరించి ముఖ్యంగా విద్యార్థులు, యువత వీటి బారిన పడకుండా మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల చేత 'నేను సైతం'అనేప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల,విద్యార్థులు,బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎం.ఏ షరీఫ్,విప్ నాయకర్




**నరసాపురం,మేజర్న్యూస్:**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేకదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజవర్గంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని గురువారంపంజా సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్ బొమ్మిడి నాయకర్, ప్రభుత్వ సలహాదారు,మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఏ షరీఫ్, టిడిపి ఇన్చార్జ్ పొత్తూర రామరాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం "ఈగల్" పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, గంజాయి నిర్మూలన కోసం చట్టపరంగా గట్టి చర్యలు చేపడుతోందన్నారు. మాదకద్రవ్యాల బారిన పడే విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకుండా తల్లిదండ్రులు ప్రతిక్షణం జాగ్రత్తగా గమనించాలని, విద్యార్థులు తమ లక్ష్యాల పట్ల నిబద్ధతతో ముందుకెళ్లాలని అన్నారు.ఈకార్యక్రమంలో నియోజవర్గ జనసేన,టిడిపి,బిజెపి నాయకులు జనసైనికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కూచింపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పెదవేగి,మేజర్న్యూస్ :** పెదవేగి మండలం పెదవేగి సెక్షన్ పరిధిలో ఉన్న కూచింపూడి సబ్ స్టేషన్ పరిధిలో గల కూచింపూడి గ్రామానికి చెట్లు నరుకుట నిమిత్తం ఈనెల తేది 27వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి





**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ గురువారం 'ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా నిరోధక"దినోత్సవ సందర్భంగా ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా క్రీడ విభాగంలోని క్రీడాకారులకు మాదకద్రవ్యాల వినియోగము మరియు అక్రమ రవాణా వలన జరిగే దుష్ప్రభావాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ మదక ద్రవ్యాలను వాడటం వల్ల యువత మేధస్సు నశిస్తుందని, నైపుణ్యతను కోల్పోతారని క్రమక్రమముగా వ్యక్తి ఆరోగ్యము క్షీణించి మరణం సంభవిస్తుందని, కావున మాదకద్రవ్యాల పై యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సంఘ విద్రోహులు యువత బలహీనతలను ఆసరాగా తీసుకుని మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు, కావున యువత ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా జాగ్రత్తగా మెలగాలని సూచించారు. మాదక ద్రవ్యాలను సేవించిన,అక్రమ రవాణా చేసిన చట్టాలు కఠినంగా శిక్షిస్తాయని,తద్వారా భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. విద్యార్థులు,అధికారులు మాదకద్రవ్యాల వినియోగము మరియు అక్రమ రవాణా కార్యకలాపాలను ప్రోత్సహించమని అటువంటి కార్యక్రమాలను నిరోధించడాని కి తమ వంతు కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఓ. సిహెచ్.సూర్య చక్రవేణి,రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ప్యానల్ లాయర్లు బి శ్రీలక్ష్మి,పి.రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు,వికలాంగుల ఇంటికి రేషన్ సరుకులు

– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి





**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు, వికలాంగులు,మంచంపై ఉన్న వారికి జూన్ 26వ తేదీ నుండి ఇంటికి రేషన్ సరుకులు అందజేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈప్రక్రియలో భాగంగా గురువారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామం షాపు నెంబర్ 43 సంబంధించిన నిత్యవసర సరుకులను కార్డుదారుల ఇంటికి వెళ్లి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు వికలాంగులు మంచం పై పడి ఉన్న వారికి చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి నెల ఆఖరి ఐదు రోజుల్లో ఖచ్చితమైన తూకంతో సరుకులను ఇంటికి తీసుకుని వెళ్లి అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి రేషన్ షాపు డీలర్ లను ఆదేశించారు. ఈ సందర్భంలో పాలకోడేరు తహసిల్దార్ ఎన్.భారత రాజ్యలక్ష్మి, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, సిఎస్ డిటి శేషయ్య, ఆర్ ఐ, తదితరులు ఉన్నారు.

## మత్తుతో జీవితాన్ని చిత్తు చేసుకోవద్దు

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్** :సెంటర్ నుండి మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీవిద్యార్థిని విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముఖ్యం,మత్తుతో జీవితాన్ని చిత్తు చేసుకోవద్దు అంటూ ప్లకార్డులు చూపుతూభారీ అవగాహన ర్యాలీ నిర్వహించిన మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ,మత్తు పదార్థాలకు ఎవ్వరూ బానిస కావొద్దని,ముఖ్యంగా యువత ఇది తెలుసుకొనిభవిష్యత్‌ను కాపాడుకోవాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకోరారు. గురువారం మండలంలోని మార్టేరు సెంటర్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా సాగిన ర్యాలీని ఆయన ప్రారభించి, మాట్లాడారు. మత్తులోపడి, జీవితాలు నాశనం చేసుకొని, వీధిలోపడుతున్న కుటుంబాలనుచూసి, నేర్చుకొని జాగ్రత్తవహించాలని ఆయనహితవు చెప్పారు. పెద్ద సంఖ్యలో పరిసర పాఠశాలల, కళాశాలల విద్యార్థులు వచ్చి, పాల్గొని, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సిఐ రాయుడు విజయ్, ఎస్సై గంగాధర్, పెనుమంట్ర ఎస్ఐ స్వామి, ఆచంట ఎస్సై వెంకటరమణ పోలీస్ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు 1వ పట్టణంలో గల కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిదిలో వార్షిక మరమత్తుల నిమిత్తం ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె ఎం అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల అగ్రహారం,అంబికా సెంటర్, న్యూ మార్కెట్ ఏరియా, తుర్పువీది, మెయిన్ బజార్,టీచర్ కాలనీ,వెన్నవల్లివారిపేట,నవాబ్ పేట, సత్య నారాయణ పేట, భావిశెట్టివారి పేట, లంబాడి పేట,బెనర్జిపేట, కెనాల్ రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక వినియోగదారులు సహకరించాలని కోరారు.

# రైతులు మోసపూరిత మాటలు నమ్మ వద్దు



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్** :ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు పేరు చెప్పి రైతులను నమ్మించి, వారి వద్ద నుండి విత్తనాల కోసం డబ్బులు వసూలు చేయటం, కొంత మందికి నాణ్యత లేని నకిలీ విత్తనాలు సరఫరా చేయడం వంటి సంఘటనలు మాదృష్టికి వచ్చాయని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,మారుటేరు ఎ.డి.ఆర్.డా. టి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు అలాంటి వ్యక్తుల మోసపూరిత నమ్మి మోసపోవద్దని, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి సంబంధించి ఎలాంటి మధ్యవర్తులు లేరని తెలిపారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో విత్తనాలు కావలసిన వారు స్వయంగా పరిశోధనా స్థానానికి వచ్చి, సంబంధిత అధికారుల వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేసి సంబంధిత కొనుగోలుకు సంబంధిత బిల్లు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆన్ లైన్‌లో డబ్బు కట్టినట్లయితే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి చెందిన అధికారిక బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సిబ్బందిమి అని చెప్పినట్లయితే, రైతులు అప్రమత్తంగా ఉండి, వారి మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అలాంటి అనధికార లావాదేవీలకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ






**కుకునూర్,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం మండలంలోని అధికారులు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిర్మూలన అవగాహన ర్యాలీపై మానవహారంర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా మాదకద్రవ్యాలు ఉపయోగించడం యువత చెడు మార్గానికి వెళ్లడం అవన్నీ కూడా మానేసి యువత మంచి మార్గంలో నడవాలని భవిష్యత్తు తరాల వారికి ఆదర్శంగా ఉండాలని వారు ఈ సందర్భంగా తెలియజేశా రు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావుఏఈ వీరస్వామి ఎంఆర్పి రమేష్ సిడిపిఓ లక్ష్మీకుమారి ఏపీవోమాధవరావు కూటమినాయకులు వివిధశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## టిడిపి ఇన్చార్జి రామరాజుకు వినతి పత్రం అందించిన ఇంజనీరింగ్ సిబ్బంది



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సమస్యల పరిష్కారం కోరుతూ గత నాలుగు రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులుదీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం తమ న్యాయమైన సమస్యలుపరిష్కరించేందుకు కృషి చేయవలసిందిగా తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, ఏఐటీయూసీ నాయకులు నెక్కంటి సుబ్బారావులకు వినతి పత్రాల అందించారు.

## మాదకద్రవ్యాలపై అవగాహనా కార్యక్రమం : ఎస్ఐ శుభ శేఖర్



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండలం ఎక్కడైనా మాదకద్రవ్యాల ఆనవాళ్లు కనిపిస్తే ఉపేక్షించేది లేదని, చట్టాలు గట్టిగా ఉన్నాయని, డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి దూరం చేసేవరకు నిద్రపోమని, విక్రేతలూ ఖబడ్దార్ అంటూ ఎస్ఐ శుభ శేఖర్‌గట్టిగా హెచ్చరించారు. గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలకు డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన పెంపొందించే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమితరిమి కొడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు,ఆటో కార్మికులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల సదనంలో పిల్లలకు వైద్య పరీక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాలు మేరకు నూజివీడు నందు జిల్లా మహిళా అభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గల బాల సదనం నందు ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం నందు గల వైద్య సిబ్బంది బాల సదనం నందు గల పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య సంరక్షణ గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.కే. నరేంద్ర కృష్ణ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి.అమర్ కోటేశ్వర్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గరగపర్రులో భూములు పరిశీలించిన జేసి రాహుల్ కుమార్ రెడ్డి



**పాలకోడెరు,మేజర్‌న్యూస్:** పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో జాయింట్ ఎల్.పి.ఎంలు పట్టాదారులుగా నమోదైన భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు, రైతులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో జాయింట్ ఎల్.పి.ఎంలు ఎన్ని ఉన్నాయి,వాటి మీద తీసుకున్న చర్యలు గురించి సంబంధిత అధికారులను వివరాల అడిగి తెలుసుకున్నారు. గరగపర్రు గ్రామంలో 439 జాయింట్ ఎ.ఎల్.పి.ఎంలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ కు వివరించగా గ్రామంలో వారానికి రెండు రోజులు ప్రత్యేక క్యాంపులను నిర్వహించి సమస్యలను పరిష్కరించి అర్హులైన వారికి అమ్మ ఒడి, అన్నదాత సుఖీభవ, ప్రభుత్వ పథకాలకు ఇబ్బంది లేకుండా సబ్ డివిజన్ చేయించాలని అన్నారు. జాయింట్ ఎల్‌పిఎంలు కారణంగా పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ కు రైతులు వివరించగా జాయింట్ ఎల్ పి ఎం లు వలన ఎవరికైతే ఇబ్బందులు ఉన్నాయో ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారో వారి సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూ యజమానులు వారి భూములు విభజన చేసేందుకు నామమాత్రపు దరఖాస్తు రుసుము రూ.50 లను గ్రామ సచివాలయాల్లో చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా గరగపర్రు గ్రామ సచివాలయమును సందర్శించే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంలో జిల్లా సర్వే ఇన్చార్జి అధికారి కె.శ్రీనివాసరావు, డివిజనల్ సర్వే అధికారి మల్లికార్జునరావు, మండల సర్వే సి.హెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు



**– ఇళ్ల నిర్మాణాల బిల్లు అయిన మూడు రోజుల్లోనే ఖాతాలకు జమ**
**– జడ్‌పి స్థాయి సంఘ సమావేశంలో పాల్గొన్న మంత్రి పార్ధసారది**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** డ్వాక్రా గ్రూపుల్లో అవకతవకలకు పాల్పడిన, తప్పుచేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి స్పష్టం చేశారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ లో నిర్వహించిన స్థాయి సంఘ సమావేశంలో మంత్రి పార్ధసారధి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ, గృహనిర్మాణం, తదితర సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తో కలిసి అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల్లో కొందరి అవకతవకలు, తప్పుల వలన గ్రామాల్లో గొడవలకు దారితీస్తున్నాయని, ఈ నేపద్యంలో సంబంధిత అరోపణలు వచ్చిన వెంటనే విచారణచేసి చర్యలు తీసుకోవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలో జూలై మాసం నుంచి 2967 మందికి స్పౌజ్ పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. స్త్రీనిధి కింద ఈఏడాది 20,694 సభ్యులకు రూ. 206.84 కోట్లు మంజూరు చేయాలనే లక్ష్యంగా తీసుకోవడం జరిగిందన్నారు. గృహనిర్మాణం పై ఆయన సమీక్షిస్తూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు జనరేట్ అయిన మూడు రోజుల్లోనే లబ్దిదారుల ఖాతాలకు సొమ్ము జమచేయబడుతున్నదని తెలిపారు. ఇళ్ల లే అవుట్ ల్లో సమస్యలను తెలుసుకుని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) జెడ్పి సిఇఓ ఎం. శ్రీహరి, ఆచంట జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్,పలువురు జెడ్పిటిసిలు, డిప్యూటీ సిఇఓ భీమేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్ళు



**– జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉభయ జిల్లాలు అధికారులు కలిసికట్టుగా పనిచేసి ఏలూరు జిల్లాను అగ్రగామిగా నిలపాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఛాంబరులో గురువారం జిల్లా పరిషత్తు సిఇవో, ఉభయ గోదావరి జిల్లాల అధికారులు, జిల్లా జడ్పీటిసి సభ్యులతో ఉభయజిల్లాల జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన 1 నుండి 7వ స్థాయిసంఘ సమావేశాలు ఉభయజిల్లాలో మండలాల వారీగా మంజూరైన పనులు, ప్రగతి,పెండింగు పనులు,ఉన్న సమస్యలుపై సుదీర్ఘంగా సమీక్షంచారు. గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలు, ఈ రోజు సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చూసి, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుచున్నారని అన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు అందరి సహకారంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలులో అధికారులు పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రజా ప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, శిలాఫలకాల పై ప్రోటోకాల్ ప్రకారం పేర్లు ఉండాలని అన్నారు. ప్రోటోకాల్ సరిగ్గా పాటించని అధికారులను శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఇవో యం. శ్రీహరి, ఉభయ గోదావరి జిల్లాలు వివిధ శాఖల అధికారులు, జడ్పీటిసి సభ్యులు, జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కానూరు - లంకలకోడేరు రోడ్లో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** కానూరు – లంకలకోడేరు రోడ్లో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినా ఆర్.టి.సి అధికారులు పట్టించుకోలేదని మండలంలోని కొత్తపాడుకు చెందిన సామజికవేత్త పెన్మత్స వెంకటేశ్వర విశ్వనాథ రాజు విమర్శించారు. ఈ రోడ్డును ఆనుకుని పలు మండలాలు,చాలా గ్రామాలు ఉన్నాయన్నారు. ప్రతిగ్రామం నుండి ఎంతోమంది విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు వెళ్తున్నారు. అయినా బస్ సౌకర్యంలేక అవస్థలు పడుతున్నారు. దీనిపై పలుమార్లు బస్ సౌకర్యం కల్పించమని కోరిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఆటోలపై ఆధారపడవలసి వస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో సైతం ప్రత్యామ్యాయ మార్గాలు అన్వేశించవలసివస్తున్నాడన్నారు. గతంలో భీమవరం నుండి తణుకు బస్ సర్వీస్ ఉండేది దానిని సుమారు 5సంవత్సరములక్రితం రద్దు చేసారన్నారు. దీనిని పునరుద్దించాల ని కోరినా ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు. ఇకనైనా ఆర్.టి.సి అధికారులు స్పందించి ఈ రూట్‌లో భీమవరంనుండి తణుకు,తణుకు నుండి నర్సాపురం బస్సు సౌకర్యం కల్పించాలని అయన కోరారు.

# డ్రైనేజి వ్యవస్థపై ఎమ్మెల్యే కామినేని పనితీరు భేష్ : ఈ ఈ కిరణ్



**కైకలూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన డ్రైన్ల ప్రక్షాళన పనులను కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ప్రోద్బలంతో మరింత విస్తారంగా జరుగుతున్న తీరును డ్రైనేజీ ఈఈ కిరణ్ బాబు ఆధ్వర్యంలో డ్రైనేజ్ శాఖ సిబ్బంది,నీటి సంఘం ప్రతినిధులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈఈ కిరణ్ మాట్లాడుతు మిగిలిన నియోజకవర్గాలతో పోలిస్తే కైకలూరు నియోజకవర్గంలో పనులన్నీ బ్రహ్మాండంగా జరుగుతున్నాయని, స్థానిక శాసనసభ్యులు ఈ డ్రైన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సొంత నిధులతో పంటి చేయించి మెషిన్ తో పనులు చేయించటం చాలా సంతోషకరం అని అన్నారు. డిపార్ట్మెంట్ తరపున ఇవ్వవలసిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్లు పొత్తూరి వాసురాజు,పెదగొన్నూరు సురేష్,పెద బాబు,పెటేటి సత్యనారాయణ ,పెద్దిరాజు గన్నమనేని సుధాకర్ (పసలపూడి నాని) తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్క్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం మండలం తుందూరు గ్రామం గోదావరి మెగా ఫుడ్ పార్క్ ను గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఫుడ్ పార్క్ పరిసరాలను పరిశీలించారు. ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాల్సి ఉండగా ఎందుకు ఇవ్వలేకపోతున్నాము అని ఎక్స్పోర్ట్ తో మాట్లాడటానికి, ఈ ప్లాంట్ కెపాసిటీని తెలుసుకుని ఈ ప్లాంట్ ఆక్వా రైతులకు ఏ రకంగా ఉపయోగకరముగా ఉంటుంది, గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్లాంట్ రావడానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ ప్లాంట్ వలన ఆక్వా రైతులకు ఎంతవరకు ఉపయోగము పడుతుందని జిల్లా కలెక్టర్ సదలవాడ నాగరాణి పర్యవేక్షణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఆనందా గ్రూప్ చైర్మన్ విశ్వనాథరాజు, మేనేజింగ్ డైరెక్టర్ జోగి వర్మ, కంతేటి సత్యనారాయణ రాజు,భీమవరం తహసిల్దార్ రావి రాంబాబు తదితరులు ఉన్నారు.

## రిటర్నింగ్ వాల్ మధ్య ఖాళీలను పటిష్టంగా పూడ్చాలి




**యలమంచిలి,మేజర్ న్యూస్:** మండలంలోని కాజపడమర పంచాయతీ పరిధిలోని చీమలకోడు కాల్వకు ఎట్టకాలకు రిటర్నింగ్ వాల్ నిర్మించారు. అయితే ఈ కాలువ పక్కనే కరెంటు స్తంభాలు ఉండడంతో అవి ఉన్నచోట వదిలి కరెంటు స్తంభాలు లేనిచోట ఖాళీలను మట్టితో పూడ్చారు. అయితే కరెంటు స్తంభాలు ఉన్నచోట్ల వాల్ లేకపోవడంతో కాలువలో సర్వే కర్రలు పాతి అడ్డంగా తడికలు కట్టకుండా కోసేసిన కొబ్బరి చెట్లు అడ్డుగా పెట్టి ఖాళీలను పూడ్చారు. దీంతో వేసిన మట్టంతా కాలువలోకి జారిపోతుందని ఆ ప్రాంత రైతులు వాపోతున్నారు. ఈ చీమలకోడు కాలువపై ఆధారపడి సుమారు 300 ఎకరాలు రైతులు వ్యవసాయ సాగు చేస్తున్నారు. వర్షాలు పడితే రిటర్న్ వాల్ ఖాళీల్లో పూడ్చిన మట్టంతా కాలువలోకి జారిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఖాళీలను పట్టిష్టంగా పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

# జెడ్‌పిలో అభివృద్ధి పనులకు శ్రీకారం





– ప్రారంభించిన మంత్రి పార్ధసారధి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లాపరిషత్ ఆవరణలో జెడ్పి నిధులు రూ. 55 లక్షలతో డ్రైయిన్, తారురోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి శంఖుస్థాపన చేశారు. తొలుత జిల్లా పరిషత్ ఆవరణలోగల జాతీయ నాయకుల విగ్రహాలకు రూ. 5 లక్షలతో ఏర్పాటుచేసిన లాడర్స్ ను ఆయన ప్రారంభించారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. ఎన్.టి.ఆర్. విగ్రహానికి ఏర్పాటు చేసిన లాడర్ ను కూడా ప్రారంభించి ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, జ్యోతిరావ్ పూలే, డా.బి.ఆర్.అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్, మధర్ థెరీస్సా, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు జాతీయ నాయకుల విగ్రహాల వద్దకు వెళ్లి సత్కరించుకునేందుకు రెయిలింగ్ తో కూడిన మెట్లను ఏర్పాటుచేయడం అభినందనీయమని మంత్రి పార్ధసారధి అన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి),ఆప్కాబ్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ,జెడ్పి సిఇఓ ఎం.శ్రీహరి, ఎస్సీఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, పలువురు జెడ్పిటిసిలు,స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎన్‌జిఓలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా కలెక్టర్‌గా వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా కె. వెట్రిసెల్విని కల్సి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ,తాలుకా అధ్యక్షుడు గోన్నూరి శ్రీధర్‌రాజు ఎన్జీజివోస్ అసోసియేషన్ నాయకులు మోహన్, బేగ్ గంగాధర్,రమేష్,పూడి శ్రీనివాస్ , మహిళా విభాగం సభ్యులు ఈ సందర్భంగా కలెక్టర్‌గా ఈసంవత్సర కాలంలో ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కరించారని,ఎమ్మెల్యే,ఎంపీ అందరి సహాయ సహకారాలుతో అభివృద్ధి పధంలో కి తీసుకెళుతున్నారని చోడగిరి శ్రీనివాస్ తెలిపారు. కలెక్టర్ వెట్రిసిల్వి స్పందిస్తూ మీ అందరి సహాయ సహకారాలు ఎప్పుడూ జిల్లా యంత్రాంగానికి అందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పేద విద్యార్థులకు 500 నోట్ బుక్స్ ని ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ పక్షాన కలెక్టర్‌కు అందజేసారు.

# ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా 2047 విజన్ ప్రణాళికలు







– నూజివీడు విజన్ డెవలప్ మెంట్ ప్లాన్
ఆవిష్కరణలో మంత్రి పార్ధసారధి

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాల సాధనలో భాగంగా ప్రజల ఆకాంక్షలు ప్రతిబింభించేలా నూజివీడు నియోజకవర్గ విజన్ డెవలప్ మెంట్ ప్లాన్ ను రూపొందించినట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. గురువారం సాయంత్రం నూజివీడు రోటరీ కళ్యాణ మండపంలో జిల్లా,నియోజకవర్గ అధికారులు,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కింద నూజివీడు నియోజకవర్గ విజన్ డెవలప్ మెంట్ ప్లాన్ ఆవిష్కరణ-చర్చా- సమాలోచన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలోని కాట్రేని పాడు ఎన్ఎస్ పి,వేంపాడు కాలువ పనులు అవసరం ఐతే తన సొంత సొమ్ము రూ 30 లక్షలతో తవ్విస్తామని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో ఉపాధిహామీ కింద రూ. 30.12 కోట్లతో సిసిరోడ్లు, నిర్మాణం, రూ. 3.55 కోట్లతో గోకులం షెడ్లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి రోడ్ల పుననిర్మాణం, గుంతల పూడికకోసం ప్రభుత్వం రూ.30కోట్లు కేటాయించిందన్నారు. నూజివీడు ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.75 కోట్లు కేటాయించిందన్నారు. జెజెఎం కింద రక్షిత మంచినీటి పథకాలకోసం రూ. 13.21 కోట్లు, జిల్లా పరిషత్ నిధులు రోడ్లు, డ్రైయిన్ లు మంచినీటి వసతి కోసం రూ. 3.55 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. నాబార్డు నిధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ రోడ్ల అభివృద్ధికోసం రూ.5కోట్లు కేటాయించిం దన్నారు. నూజివీడు పట్టణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి మొత్తం రూ.5కోట్లు కేటాయించబడ్డాయన్నారు. నూజివీడు పట్టణ మంచినీటి అవసరాలు తీర్చడం కోసం అమృత-2 పధకం కింద వెల్వడం నుండి ఈదర వరకు పైపులైన్ నిర్మాణం కోసం రూ. 13.22 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.బోర్వంచ గ్రామ పంచాయితీ పరిధిలోని కొన్నంగుంట గ్రామం వద్ద డ్రైన్ నిర్మాణం కోసం డిఎంఎఫ్ నిధుల నుంచి కోటి రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. నూజివీడు రూరల్ మండలంలో మంచినీటి సౌకర్యాల కోసం డిఎంఎస్ నిధుల నుంచి రూ. 29 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ నిధుల నుంచి స్కూల్ కౌంపాండ్ వాల్స్, అధనపు తరగతుల నిర్మాణం కోసం రూ. 2.22 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. నూజివీడు నియోజవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బి.సి., ఈడబ్ల్యూఎస్, మైనారిటీ విద్యార్ధులకోసం స్కాలర్ షిప్ రూపంలో రాష్ర ప్రభుత్వ నిధులనుంచి రూ. 9.91 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద నూజివీడు నియోజకవర్గంలో 20 లక్షలకు మించి పనిదినాలు కల్పించడం జరిగిందన్నారు.ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల కింద ఏడాది కాలంలో రూ. 170 కోట్లు వివిధ రూపాల్లో పెన్షన్లు అందించామన్నారు. అదే విధంగా వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 360 మందికి రూ. 2.25 కోట్లు,ఎల్ఓసి ల కింద 48 మందికి రూ. 93 లక్షలు వెరశి రూ.3.19 కోట్లు అందించడం జరిగిందన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, డిఎఫ్ఓ శుభం, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదరనాయుడు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, గొర్రెలు, మేకలు కార్పోరేషన్ అధనపు డైరెక్టర్ సూర్యకుమారి, నూజివీడు సివిడిపి నోడల్ అఫీసరు, జెడ్పి సిఇఓ ఎం. శ్రీహరి, ఎల్ డిఎం డి.నీలాద్రి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమినాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భర్తతో విభేదం వల్లే వివాహిత ఆత్మహత్యాయత్నం : డిఎస్‌పి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** భార్యా భర్తల మధ్య వివాదం,మరోవైపు ఒంటరిగా ఉండడం ఈ రెండు అంశాలతో మనస్తాపం చెందిన వివాహిత ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పట్టించుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. బీడీ కాలనీకి చెందిన లావేటి సోమేశ్వరరావుకు లావేటి మోహనమ్మ కు 2024 లో వివాహం జరిగింది. కొంతకాలం వీరి కాపురం సజావుగానే సాగింది. తర్వాత భార్యాభర్తల మధ్య గొడవలతో పోలీసులను ఆశ్రయించారు. మహిళా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది దాదాపు ఐదు మార్లు భార్యాభర్తలకు కౌన్సిలింగ్ చేశారు. ఈ నెల 24వ తేదీన మోహనమ్మ మరలా తిరిగి మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది దీనితో అదే రోజు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది భర్త సోమేశ్వరరావు పై కేసు నమోదు చేశారు. అతనికి 41 నోటీసులు కూడా ఇచ్చారు. 25వ తారీకు ఉదయం ఆమె నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని ఆసుపత్రికి తరలించి వైద్యం అందించమని ఆమె ఆసుపత్రి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిందని తెలిపారు. మరలా తిరిగి గురువారం ఉదయం సబ్ జైల్ సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై ఆమెను ఏలూరు సరోజన ఆస్పత్రికి తరలించారు. మొదటి నుండి ఒంటరిగా ఉండడం ప్రస్తుతం భర్తతో విభేదించి ఒంటరిగా ఉండటం వల్ల ఆమె మానసిక స్థితి కొంత ఇబ్బందికరంగా మారిందని,అందువల్లేఆమె తనంతట తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ప్రాథమిక విచారణలో తేలిందని డిఎస్పి తెలిపారు

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిపిఎం



**పెండపాడు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ఇచ్చిన హామీల నెరవేర్చడంలో విఫలమైందని అందుకు ఆధారాలతో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పుస్తకాలు రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి పెంటపాడు సిపిఎం పార్టీ మండల కన్వీనర్ సిరపరుపు రంగారావు చిర్ల పుల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు దూలం ప్రసాద్ బంకురు నాగేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని రైతులకు ఇస్తానన్న పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు ఇవ్వాలని పతి మహిళలకు నెలకి 1500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 18వేలు ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని మెగా డీఎస్సీ పేరుతో అనేక ప్రకటనలు చేశారు. ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేయాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానన్న కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సుబ్బిరెడ్డి జనార్దన్ రెడ్డి, పెనగంటి దుర్గా, దత్తు మీసాల శ్రీను, తెర్లి రాజేష్, నాగిరెడ్డి, అమ్మిరెడ్డి, తాడి బాలయ్య, తాడిరాజు తదితరులు పాల్గొన్నారు

## రైలు ఢీకొని యువకుడు మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రైలు పట్టాలు దాటుతున్న యువకుడిని బెంగళూరు వైపు వెళ్లే రైలు ఢీకొనడంతో అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం ఏలూరు జూట్ మిల్ వద్ద చోటుచేసుకుంది. మృతుడు ఏలూరు తూర్పు వీధికి చెందిన కనకం విజయ్ కుమార్ (24)గా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులుపోస్టార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.